

మొగుళ్లపల్లి మండలం ఇప్పలపల్లిలో మాట్లాడుతున్న గండ్ర వెంకటరమణారెడ్డి



గండ్ర, సారయ్యకు కోలాటాలతో స్వాగతం పలుకుతున్న ప్రజలు

# అభివృద్ధికి పట్టం కట్టండి

- కాంగ్రెస్ స్కీములను నమ్మి మోసపోవద్దు
- స్వార్థపూరిత నాయకులను ఓట్లతో తిప్పికొట్టాలి
- రైతులకు 24 గంటల కరెంటు ఇస్తున్నది బీఆర్ఎస్సే..
- భూపాలపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి వెంకటరమణారెడ్డి
- మొగుళ్లపల్లిలో ప్రజా ఆశీర్వాద యాత్ర
- బ్రహ్మరథం పట్టిన మండల ప్రజలు

చిట్యాల (మొగుళ్లపల్లి), నవంబర్ 22: గ్యారెంటీ లేని స్కీములతో ప్రజలను మోసం చేయడానికి కాంగ్రెస్ నాయకులు గ్రామాల్లోకి వస్తున్నారని వారితో అప్రమత్తంగా ఉం డాలని భూపాలపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి ప్రజలకు సూచించారు. బుధవారం మొగుళ్లపల్లి మండలం ఆకినపల్లి, ఇప్పలపల్లి, పోతుగల్లు, బద్దంపల్లి, కొర్కిశాల, గణేశ్‌పల్లి, పెద్ద కొమిటిపల్లి, పర్లపల్లి, మొగుళ్లపల్లి మండలకేంద్రంలో ఎమ్మెల్సీ, నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి బస్వరాజు సారయ్య, బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులతో ప్రజా ఆశీర్వాద యాత్ర నిర్వహించారు. ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన కార్నర్ సభల్లో ఆయ న మాట్లాడారు. ప్రజల ఆశీర్వాదంతో గెలిచిన భూపాలపల్లిని అభివృద్ధిలో ముందంజలో ఉంచానన్నారు. సీఎం కేసీఆర్ ఆశీర్వాదంతో వైద్యరంగంలో గణనీయమైన మార్పు రావాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పల్లె దవఖానలతో పాటు హెల్త్ సబ్ సెంటర్లను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. నీళ్లు, నిధులు, నియామకాల కోసం సాధించిన తెలంగాణలో గడిచిన పదేళ్లలో ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ముం దుకు సాగుతున్నామని గుర్తు చేశారు. ప్రస్తుతం జరిగే ఎన్నికల్లో నేను ఎమ్మెల్యేగా గెలవాలని, కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలని కాదని, మెరుగవుతున్న ప్రజల జీవన ప్రమాణాలు మరింత అభివృద్ధి చెందేందుకే బీఆర్ఎస్‌ను ఆశీర్వదించాలని కోరారు. మత కల్లోలాలతో నిత్యం కర్ఫ్యూల మధ్య ఉండే హైదరాబాద్ ఈ రోజు ప్రశాంతంగా ఉందని, ఐటీ, పారిశ్రామిక రంగంలో దేశంలోనే ముందు వరుసలో ఉన్న విషయాన్ని గుర్తు చేశారు. కాంగ్రెస్ పాలనలో కరెంట్, నీళ్లు, విత్తనాలు, ఎరువుల కోసం అరిగోస పడిన రోజులను ప్రజలు గుర్తు తెచ్చుకోవాలన్నారు. అలాంటి పార్టీకి ఓటు వేస్తే అరిగోస పడాల్సి వస్తుందన్నారు. అర్థం లేని ఆరోపణలు చేస్తూ, స్వార్థంతో ఓట్ల కోసం గ్రామాల్లోకి వస్తున్న నాయకులకు ఓట్లతో బుద్ధిచెప్పాలన్నారు. సంక్షేమ పథకాల అమలులో రాష్ట్రం దేశంలోనే అగ్రగామిగా ఉందన్నారు. రైతుబంధు, రైతుబీమా, కల్యాణ లక్ష్మి, షాదీముబారక్, దళిత బంధు, బీసీలకు రూ.లక్ష, మైనార్టీ బంధు, కేసీఆర్ కిట్, జిల్లాకో ఓ మెడికల్ కళాశాల వంటికి ఒక్కటి కూబా కాంగ్రెస్, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో లేవన్నారు. నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తామని, రాబోయే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి మరోసారి ఆశీర్వదించాలని గండ్ర ప్రజలను కోరారు. ఎన్నో ఉద్యమాలతో సాధించుకున్న తెలంగాణకు కేసీఆర్ మరోసారి ముఖ్యమంత్రి అయితే గ్రామాలు మరింత అభివృద్ధి చెందుతాయన్నారు. 57 ఏండ్లకే పింఛన్ ఇచ్చిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. ప్రచారంలో ఎంపీపీ యార సుజాతాసంజీవరెడ్డి, జెడ్పీటీసీ జోరుక సదయ్య, పీఏసీఎస్ చైర్మన్ సంపెల్లి నర్సింగరావు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బల్మూరి తిరుపతిరావు, ఆయా గ్రామాల సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నన్ను అంతం చేసేందుకే కుట్ర

- వాస్తవ పరిస్థితులను ప్రజలు గమనించాలి
- ఓటుతో ఆశీర్వదిస్తే సేవకుడిగా ఉంటా..
- మంథని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్

కాటారం, నవంబర్ 22 : 'మీకు నేను అండగా ఉంటే వాళ్ల అరాచకాలు, ఆటలు సాగడం లేదని, ఎలాగైనా పుట్ట మధును అంతం చేయాలని పెద్ద కుట్రకు చేస్తున్నరు. అందుకు నిన్న రాత్రి మహాముత్తారం మండలం మీనాజీపేట గ్రామంలో జరిగిన ఘటనే సాక్ష్యం.. వాస్తవ పరిస్థితులను ప్రజలంతా గమనించాలి.. హత్యా రాజకీయాలకు పాల్పడుతున్న కాంగ్రెస్ వాళ్లకు మీ ఓటుతోనే గుణపాఠం చెప్పాలి' అని మంథని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ అన్నారు. మండలంలోని చింతకాని, అంకుసాపూర్ గ్రామాల్లో బుధవారం భూపాలపల్లి జడ్పీ చైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిణీ రాకేశ్‌తో కలిసి ఆయన ప్రచారం నిర్వహించారు. చింతకాని గ్రామ చెన్నకేశవ స్వామి ఆలయంలో మధు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయా గ్రామాల్లో మాట్లాడుతూ మంథని ముత్తారం మండలానికి చెందిన మాజీ మావోయిస్టు బక్కారావు నిన్న రాత్రి మహాముత్తారం మండలం మీనాజీపేట గ్రామానికి వెళ్లి ఓట్ల కోసం డబ్బులు పంచుతున్న క్రమంలో అడ్డుగా వెళ్లిన బీఆర్ఎస్ నాయకులపై భౌతిక దాడులకు పాల్పడటం బాధాకరమన్నారు. ఇలాంటి దాడులకు తాను భయపడబోననీ, కానీ నన్ను అంతం చేయడానికి పెద్ద కుట్ర జరుగుతుంతని, నన్ను కాపాడుకోవాల్సిన బాధ్యత మీ అందరిపై ఉందన్నారు. నా దగ్గర సేవ, మీ ప్రేమ తప్ప మరేమీలేవని మీ కళ్లెదుటే సాక్ష్యంగా నిలబడుతున్నానని అన్నారు. కేసీఆర్ మంథని నియోజకవర్గానికి 3వేల ఇండ్లు ఇస్తా అని చెప్పారని, కానీ తాను 5వేల ఇండ్లు తీసుకొచ్చి పేదలందరికీ తానే దగ్గరుండి కట్టిస్తానని హామీ ఇచ్చారు. హైదరాబాద్‌లో హాస్టళ్లలో ఉండి చదువుకుంటున్న మీ పిల్లలకు హాస్టల్ కట్టించి రూపాయి ఖర్చు లేకుండా చదివిస్తానని హామీ ఇచ్చారు. పుట్ట లింగమ్మ ట్రస్ట్ ద్వారా సేవా కార్యక్రమాలు చేస్తూ పేదలకు అండగా నిలుస్తానన్నారు. ఆయా గ్రామాలకు చెందిన సుమారు వంద మంది బీఆర్ఎస్‌లో చేరగా మధు వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ప్రచారంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు జక్కు రాకేశ్, మండల అధ్యక్షుడు తోట జనార్దన్, ఉపాధ్యక్షుడు రాంచందర్, యూత్ అధ్యక్షుడు రామిళ్ల కిరణ్, మహిళా అధ్యక్షురాలు రత్న సౌజన్యరెడ్డి, సర్పంచ్ ఆయిలి సుమలతా రాజబాబు, రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు కుడుదుల రాజబాబు, ప్రధాన కార్యదర్శి జోడు శ్రీనివాస్, నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు భూపెల్లి రాజు, నాయకులు దబ్బెట రాజేశ్, ఐలి రాజబాబు, మండల లక్ష్మారెడ్డి, దుర్గం తిరుపతి, రాజేంద్రాచారి, సంతోషం శ్రీనివాస్‌రెడ్డి, జక్కు శ్రవణ్, బొడ్డు రాజబాబు, నరవేద శ్రీనివాస్, మైనర్ బాబు, సారయ్య, బాలరాజు, శంకరయ్య, దుర్గారావు, శకుంతల, శ్రీలక్ష్మీ చౌదరి, మమత, తిరుపతి, కిరణ్, వెంకటరమణ ఉన్నారు.



పలు గ్రామాల నాయకులను బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న మధు

# మీ దీవెనలు నాగజ్యోతికి ఉండాలి

- నిండు మనసుతో ఆశీర్వదించి అసెంబ్లీకి పంపించాలి
- కెమెరా ముందు సీతక్క కెమెరాల వెనుక సంచులక్క
- ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి
- అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తా
- ములుగు ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి

వెంకటాపూర్, నవంబర్22 : నాగజ్యోతికి ములుగు నియోజకవర్గ ప్రజల దీవెనలు, ఆశీస్సులు కావాలని, రానున్న ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి ఆమెను గెలిపించి అసెంబ్లీకి పంపించాలని ములుగు నియోజకవర్గ బీఆర్ఎస్ ఎన్నికల ఇన్‌చార్జి, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. బుధవారం రాత్రి మండలకేంద్రంలో రోడ్‌షో నిర్వహించారు. ఎమ్మెల్సీ పోచంపల్లితో పాటు సీఎం ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి, మండల ఎన్నికల ఇన్‌చార్జి సాంబారి సమ్మారావు హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ మూడు నెలల పసికందు నుంచి నేటి వరకు నాగజ్యోతి నిత్యం ప్రజల మధ్య పెరిగిందని, ప్రజల కష్టాలు తెలిసిన నాయకురాలు అన్నారు. నాడు ఆమె తల్లిదండ్రులు భూమి కోసం, భుక్తి కోసం, పీడిత ప్రజల విముక్తి కోసం పోరాడి ఎన్‌కౌంటర్‌లో మరణించారని గుర్తు చేశారు. ప్రభాకరన్న పోడు చేయిస్తే ఆ భూములకు పట్టాలు ఇచ్చింది సీఎం కేసీఆర్ అని తెలిపారు. ప్రజల మంచి కోసం ప్రాణాలు అర్పించిన వారి ఏకైక కుమార్తె నాగజ్యోతిని సీఎం కేసీఆర్ నేడు నియోజకవర్గ ప్రజల ముందు ఎమ్మెల్యే అభ్యర్థిగా నిలిపారన్నారు. ఉన్నత చదువులు చదివిన ఆమెను ప్రజలు నిండు మనస్సుతో దీవించి ఆశీర్వదించాలని కోరారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రచారం చేస్తున్న సీతక్క ములుగు ఎమ్మెల్యేగా గెలిచి ప్రజలకు చేసింది ఏమీ లేదని అన్నారు. కెమెరాల ముందు సీతక్కగా కొనసాగుతూ కెమెరాల వెనుక సంచులక్కగా మారిందని విమర్శించారు. డబ్బు సంచులను తీసుకొని వచ్చి నియోజకవర్గంలో వాటిని కొంత కూరగాయాల సంచులుగా మార్చి ఎక్కడి నుండో అడవులకు వచ్చిన వలస వాదులకు పంచి పెట్టిందే తప్పా ఓటు వేసి గెలిపించిన నియోజకవర్గ ప్రజలకు కాదన్నారు. గ్రామాల్లోకి కాంగ్రెస్ నాయకులు వస్తే వారి అభ్యర్థి చేసిన పనులు ఏమిటో నిలదీయాలన్నారు. సీఎం కేసీఆర్‌కు ములుగు ప్రాంత ప్రజలపై ఎనలేని ప్రేమ ఉందని తెలిపారు. రామప్పకు యునెస్కో గుర్తింపులో సీఎం కేసీఆర్ పాత్ర ఎంతో ఉందని తెలిపారు. రామప్ప అభివృద్ధి కోసం ఎమ్మెల్సీ నిధులతో తాను పలు పలు చేసినట్లు చెప్పారు. వెంకటాపూర్ మండల ప్రజలు నాగజ్యోతిని కడుపులో పెట్టుకోవాలని కోరారు. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేయాలని అన్నారు.

**ములుగును అభివృద్ధి చేసి చూపిస్తా**

– ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి

ప్రజలు తనకు ఎమ్మెల్యేగా అవకాశం ఇస్తే ములుగును సీఎం కేసీఆర్ ఆశీస్సులతో అభివృద్ధి చేసి చూపిస్తానని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి అన్నారు. ప్రజలు తనకు అండగా నిలువాలని కోరారు. సీతక్క ఎమ్మెల్యేగా రెండు సార్లు గెలిచి ములుగు నియోజకవర్గ ప్రజలకు చేసింది ఏమీ లేదన్నారు. జిల్లాలో అభివృద్ధి అయిందంటే దానికి బీఆర్ఎస్సే కారణమన్నారు. సీఎం కేసీఆర్ తనకు ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం ఇచ్చారని, ప్రజలు ఇంటి బిడ్డగా ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఎమ్మెల్యే అయిన తర్వాత ప్రజల మనిషిగా తాను ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాలు అందేలా చూడటంతో పాటు ప్రజల కష్టాల్లో తోడుగా ఉంటానని హామీ ఇచ్చారు. ప్రచారంలో పార్టీ మండల అధ్యక్షుడు లింగాల రమణారెడ్డి, జడ్పీటీసీ గై రుద్రమదేవి, దివంగత జడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్వర్ సతీమణి రమాదేవి, మండల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



అభివాదం చేస్తున్న నాగజ్యోతి, పక్కన ఎమ్మెల్సీ పోచంపల్లి



రోడ్‌షోకు భారీగా హాజరైన బీఆర్ఎస్ శ్రేణులు, ప్రజలు

# భద్రాచలం అభివృద్ధికి కృషిచేస్తా..

**ఎమ్మెల్యే అభ్యర్థి తెల్లం వెంకట్రావు**

చర్ల, నవంబర్ 22 : మీరందరూ తనకు అండగా ఉండి గెలిపిస్తే భద్రాచలం నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని భద్రాచలం ఎమ్మెల్యే అభ్యర్థి తెల్లం వెంకట్రావు అన్నారు. బుధవారం ఆయన మండలంలోని మారుమూల ప్రాంతాలైన దేవానగరం, దోసిళ్లపల్లి, పెద్దమిడిసిలేరు, చిన్నమిడిసిలేరు, బెస్తకొత్తూరు, నాయకుల కొత్తూరు, ఆంజనేయపురం, జంగాలపల్లి, కలివేరు, తెగడ, గొమ్ముగూడెం, మేడువాయి, పెద్దిపల్లి గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్తూ బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. మళ్లీ గెలిపిస్తే చేపట్టబోయే పనులను తెలుపుతూ కారు గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా పలు పార్టీలకు చెందిన నాయకులు వెంకట్రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ప్రచారంలో సోయం రాజారావు, పోలిన లంకరాజు, ఎంపీపీ గీద కోదండరామయ్య, సీతాపతిరాజు, కొటేరు శ్రీనివాసరెడ్డి, పాసిగంటి శ్రీదేవి, మంగమ్మ, పోలూరి సుజాత, చర్ల సర్పంచ్ కాపుల కృష్ణార్జునరావు, ఎస్టీ సెల్ నాయకుడు కాపుల నాగరాజు, గూడపాటి సతీశ్ పాల్గొన్నారు.



ఇంటింటి ప్రచారంలో తెల్లం వెంకట్రావు